# రంగడు

పోతుకూచి సాంబశివరావు

మిట్ట మధ్యాహ్నపు ఎండ లెక్క చెయ్యకుండా ఉషారుగా వీధిలోకి పరుగెత్తాడు రంగడు. వీధి చివరి రావిచెట్టు క్రింద నుంచుని, ఎదురుగా ఉన్న మేడవైపు గట్టిగా ఈలవేశాడు ఈల విని మరో నిమిషంలో చప్పుడు లేకుండా అడుగులు వేసుకుంటూ జమీందారుగారి అబ్బాయి శివుడు, అమ్మాయి లీల, రావిచెట్టు క్రిందకు వచ్చారు.

'మీ నాన్నగారు యింట్లో వున్నారా?' అన్నాడు రంగడు.

'నాన్నగారు నిద్రపోతున్నారు అమ్మ యింట్లో ఏదో పని చూసుకుంటోంది' అన్నాడు శివుడు

మంచి తెలివి తేటలతో దొంగతనంగా యింట్లోంచి దాటి వచ్చామన్నట్టు గర్వంగా నవ్వింది లీల

'చిన్న నాయుడు యింకా రాలేదా?' రంగడు శివుడివైపు చూశాడు

'వచ్చాను' అంటూ పకపక నవ్వుతూ చిన్న నాయుడు రావిచెట్టుమీద నుంచి ఆ కుర్రాళ్ళ మధ్యకు దూకాడు. చిన్న నాయుడు అందరికన్నా ముందు వచ్చి స్నేహితులకు తన రాకవల్ల ఆశ్చర్యం కలిగించాలని చెట్టు ఎక్కి దాక్కున్నాడు.

'వెడదామా' అన్నాడు రంగడు.

'ఊ' అన్నాడు శివుడు.

చుట్టుప్రక్కల రోడ్డుమీద ఎవరూ నడవటంలేదు కదా అని ఒక్కసారి పరీక్షించాడు చిన్న నాయుడు.

తల్లితండ్రులు యింట్లో ఎండ వేడికి కునుకు తీసుకుంటున్నప్పుడు, ఎవరికీ తెలియకుండానే ఒక పని చెయ్యాలనుకున్నారు ఆ కుర్రాళ్ళందరు.

మెల్లిగా నాగుల చెరువు గట్టువైపు నడిచారు ఆ నల్గురూ. చెరువులో నీళ్లు ఎండలో తళ తళ మెరుస్తున్నాయి చెరువులో పెరిగిన నాచు, చెత్తా, చేదారం మొదలైన వాటిని శుభ్రం చెయ్యడానికి ఒక పడవ చెరువొడ్డున కట్టిఉంది. గట్టుమీద తీసి వేయబడిన నాచు గుట్టలు గుట్టలుగా పడి ఎండిపోయింది ప్రతిఏడు పెరిగిన నాచు, వేసవికాలంలో చెరువులోంచి తీసి వేయడం ఆ గ్రామంలో అలవాటు.

ఆ పడవ చూశాక ఒకరోజు రంగడికి ఒక ఆలోచన తట్టింది ఆ పడవఎక్కి నడుపుకుంటూ చెరువులో షికార్లు చెయ్యాలని బుద్ధిపుట్టింది రంగడికి దీనికి జమీందారుగారి అబ్బాయికూడా ఒప్పుకున్నాడు. పడవ ఎక్కాలని లీల గంతులు వేసింది. చిన్న నాయుడు 'రెడీ' అంటూ చొక్కా చేతులు రిక్కించాడు మిట్టమధ్యాహ్నం అందరూ భోంచేసి సాధారణంగా విశ్రమించే సమయంలో ఆపని చెయ్యాలని నిశ్చయించుకున్నారు ఆ కుర్రాళ్ళందరు

చెరువులో ఉన్న పడవను చెరువుగట్టుమీది ఒక ఈతచెట్టుకు ఒక తాడుతో కట్టారు ఆ తాడు విప్పేశాడు చిన్న నాయుడు.

రంగడు పడవలోకి దూకాడు. జమీందారుగారి అబ్బాయి, లీలను మెల్లిగా పడవ ఎక్కించాడు. చిన్న నాయుడు పంట్లాం పైకి మడచి పడవతోసి లోపలికి ఎగిరాడు.

పడవ చెరువునీళ్ళల్లోకి నడిచింది రంగడు తెడ్డు వేశాడు చెరువునీళ్ళు పడవనడకలో చీలి, ఎగిరి, కెరటాల్లా కదులుతూ గలగలా శబ్దం చేస్తున్నాయి. ఒకవైపు బీట వేసిన చేలగట్లు, మరోవైపు అమ్మవారిగుడి స్పష్టంగా చెరువులోంచి కనిపించాయి ఆ కుర్రాళ్ళకు. పడవ మెల్లిగా చెరువు మధ్యకు వచ్చింది; నాచును దూసుకుంటూ.

చేతికందిన కలువపువ్వులు, కాడలు, కోస్తున్నాడు నాయుడు. కలువ కాడలు విరిచి, నీళ్ళల్లో ఊది, గాలిబుడగలు తెప్పిస్తోంది లీల. జమీందారుగారి అబ్బాయి సినీమా పాటలు మంచి రాగాలుగా ఆలపిస్తున్నాడు. రంగడు ఒక గొప్ప నాయకుడిలా పోజుపెట్టి ఠీవిగా నవ్వాడు

రెండు గంటలు గడిచాయి. ఆ అరమైలు చదరంగం చెరువులో అప్పుడే చాలా ప్రదక్షిణాలు చేశారు ఆపడవ త్రిప్పుతూ కుర్రాళ్ళంతా.

మిట్ట మధ్యాహ్నపు ఎండ తగ్గడంవల్ల చెరువు ప్రక్కన ఉన్న రోడ్డు మీద కొంత మంది జనం నడుస్తున్నారు ఎవరూ చెరువులోని పడవను చూడలేదు ప్రత్యేకించి చూసినా, కూలివాళ్ళు చెరువులో నాచు తీస్తున్నారనుకున్నారు అంతా.

చెరువు మధ్యకు వెళ్ళినపడవ హఠాత్తుగా ఆగిపోయింది. తెడ్డుతో ఎంత నెట్టినా కదలడం మానేసింది దట్టంగా అల్లుకున్న నాచులోకి ఆపడవజారి, బయటికి రావడం కష్టమైపోయింది.

కూలివాళ్లు నాల్గు గంటలకు చెరువుదగ్గరకు వచ్చారు. పడవను చెరువు మధ్య చూసి ఆశ్చర్యపోయారు. దూరంనుంచి, పడవలో కుర్రాళ్లు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

నాచుమధ్యనుంచి ఈదుకుని చెరువు మధ్యకు వెళ్లడం ఎవరికైనా కష్టమే. ప్రతీ ఏడు యీ నాచుతీసే రోజుల్లో ఎవరో ఒకరు చెరువులో చనిపోవడం మామూలు. ఆ భయంవల్ల కూలివాళ్లు, చెరువులో ఈది, ఆ పడవను ఒడ్డు చేర్చడానికి జంకారు.

చెరువు మధ్య చిక్కుపడిన పడవ చూస్తూ గట్టుమీద మూగిన జనం వింతగా చూస్తున్నారు.

పడవలో రంగడికి అమిత భయం కలిగింది. లీల ఏడ్వడం మొదలు పెట్టింది. జమీందారు

---

మించండి" అంటూ కాబోయే వియ్యంకుడు విష్క్రమించేడు

ఇదంతా యింద్రజాలంలా కనిపించింది సూరయ్యకి. ఏ ప్రశ్నకయితే తను సమాధానం వెదుకుతున్నాడో ఆ సమాధానం యే తికువూ—ధర్మం అడక్కుండా తనముందు సాగిలపడుతుందని సూరయ్య కలలోకూడా వూహించుకోలేదు. ఒక్క నిమిషంలో ఈ వార్త, మగ పెళ్ళివారి ఆడజనాభాలో ప్రచారం అయిపోయింది.

రెండు వేలూ, పట్టుచీరా, నాలుగు కాసులూ, తాంబూలం వున్న వెండి కంచంమీద చెయ్యివేస్తూ, మందహాసంతో సీతమ్మ వధూవరుల నిద్దరినీ "వెయ్యేళ్లు వర్ధిల్లాలి" అని మనస్ఫూర్తిగా దీవించింది.

కథ కంచికి వెళ్ళింది కాని-అమ్మ ప్రయోజకత్వం వల్ల శాస్త్రికి నోరులేని—అచ్చంగా రంభనుపోలిన భార్యా, కొద్దికాలంలో ఒకరి వెంట ఒకరు అయిదుగురు నోరున్న ఆడపిల్లలూ లభించారు. ★

వైటోడెంట్
దంతక్రిములను సంహరించే పండ్లపొడి
శ్రీవత్స కెమికల్స్&డ్రగ్స్ లిమిటెడ్, మద్రాసు-30.

# ★ రంగడు ★

గారి అబ్బాయి, చిన్న నాయుడు తలలు గోక్కుంటూ, భయంతో ఒకరి వైపు ఒకరు చూసుకుంటూ, ఏం చెయ్యడానికీ తోచక బిక్కముఖంతో కూర్చున్నారు పడవలో.

చెరువుగట్టుమీద జనాన్ని చూసుకుని గవరయ్య చెరువులోకి దూకాడు. నాచును విడతీసుకుంటూ అతికష్టంమీద చెరువు మధ్య పడవను చేరాడు. ఒక చేత్తో పడవ పట్టుకుని మరొక చేత్తో ఈదుతూ పడవను గట్టు చేర్చాడు.

పడవ గట్టు చేరగానే చిన్నినాయుడు గబుక్కున దుమికి పారిపోయేడు జమీందారుగారి పిల్లలనే గౌరవంతో, శివుడిని, లీలను, గవరయ్య ఏమీ అనలేక పోయాడు రంగడు పడవ దిగి పారిపోదామనుకుంటూంటే గవరయ్య అతణ్ణి పట్టుకున్నాడు

'ఏరా బుద్ధిలేదూ? చెరువు మధ్యకు పోయారు! ఛస్తేనో!'

పిల్లల గండం తప్పించగలిగేననే ధైర్యపు చనువుతో రంగడిని చెంపమీద చరిచాడు గవరయ్య

ఆ చెంపమీది దెబ్బ రంగడికి తల తిరిగినంతపని చేసింది 'కంసాలి గురవయ్య కరణంగారి అబ్బాయిని కొడతావూ? పైగా నల్గురిలో అందులో తన్నొకడినే గవరయ్య కొట్టాడని రంగడికి బాగా ఉక్రోషం వచ్చింది

'నువ్వెవరవు నన్ను కొట్టడానికి' కోపంతో అరుస్తూ చెరువు గట్టుమీద ఒక కంకర్రాయి తీసుకుని గవరయ్యమీదకు రివ్వున విసిరాడు రంగడు.

గవరయ్యకు గాయం తగిలి రక్తం కారింది దానితో కోపం మరీ హెచ్చి గవరయ్య రంగడిని మరో రెండు చరుపులు చరిచాడు ఆ దెబ్బల భారంవల్ల రంగడికి రెండురోజులు జ్వరం వచ్చింది తాను పెద్దవాడయ్యాక ఎప్పటికైనా గవరయ్యమీద కసితీర్చుకోవాలని క్రుద్ధుడైపోయాడు రంగడు. కొడుకుకు జ్వరం వచ్చిందని గవరయ్యమీదకు జట్టీకి దిగారు కరణంగారుకూడా

గవరయ్యకు గజఈతగాడని పేరు ఆ గ్రామంలో సాయంత్రం స్నానానికి చెరువుకు వచ్చి, నీళ్ళలో రకరకాల పిల్లి మొగ్గలు వేస్తూ, ఆడుకుందుకు చెరువు గట్టుకు వచ్చే పిల్లలను ఆనందింపచేసేవాడు గవరయ్య ఒక్కొక్కసారి నీళ్ళలో మునిగి ఒక అరమైలు అవతల తేలడం, అర్ధగంటయినా పైకి రాకపోవడం, పిల్లలకు చాలా సరదాగా ఉండేది చూడడానికి బులెప్పగారి పదేండ్లకూతురు, వంకయ్యగారి పాతికేండ్లకొడుకు చెరువులో జారి మునిగి, గుటకలు వేస్తూంటే గవరయ్యే రక్షించాడు అందుకు గవరయ్య అంటే అందరికీ గౌరవమే


ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈ దినాలలో
* అగ్ని * మోటార్‌కారు * కార్మిక నష్టపరిహారం
* నౌక * ఫయడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
—మాతో సంప్రదించండి,—

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు
Telephone 4241 Telegrams "UNIGEN"
బ్రాంచీలు
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ -
ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు


ఒకరోజు సాయంత్రం రంగడు ఒంటరిగా చెరువుగట్టుమీద కూర్చుని చెరువులో కాగితంపడవలు వదులుతున్నాడు ఒక పడవ తామరకాడదగ్గర ఆగిపోయింది మరొకటి గాలిలో కదులుతూ ఒయ్యారంగా నడుస్తోంది మరొకటి చెరువు ప్రక్కని రాతికి అడ్డుకుంది.

వెనకాలనుంచి గవరయ్య రంగడి పడవలు చూశాడు ఒక పడవమీద సరదాగా ఒక రాయి విసిరేడు కాగితంపడవ నీళ్ళల్లో తడిసి మునిగింది

గవరయ్యను చూడగానే రంగడికి కోపం వచ్చింది.

'ఏయ్, నాజోలికి రాకు అనవసరంగా' అరిచాడు రంగడు గవరయ్య నవ్వాడు. ఆ నవ్వుచూసి రంగడికి మరీ కోపంవచ్చింది.

'పో' అరిచాడు రంగడు.

గవరయ్య దగ్గరిగావచ్చాడు అప్పుడే బజారునుంచి కొని తెచ్చిన సంచిలోని మామిడిపండు తీసి రంగడిచేతిలో పెట్టాడు.

'అక్కరలేదు పో' అన్నాడు రంగడు

'నా బాబుకదూ! తిను!' అన్నాడు గవరయ్య రంగడిగడ్డం పట్టుకుని

మామిడిపండు తినాలని బుద్ధిపుట్టి, గవరయ్య మంచితనం అర్థంచేసుకున్నాడు రంగడు రంగడు మామిడిపండు తింటున్నాడు గవరయ్య హాయిగా నవ్వాడు

చెరువులోని ఒక కాగితంపడవ గాలికి తేలిగా పరుగెత్తి, చెరువుమధ్య నాచులోకి పోయింది

'అరె! పడవ చాలాదూరం పోయిందే!' నొచ్చుకున్నాడు రంగడు

'తెచ్చి యివ్వనా' అన్నాడు గవరయ్య

'పిల్లిమొగ్గలు వేస్తూ తేవాలి' అన్నాడు రంగడు

'ఓ' అంటూ గవరయ్య చెరువులోకి దూకాడు

ఒక్క మునుగు మునిగాడు గవరయ్య

కాగితంపడవ దూరాన కనిపిస్తూనే వుంది కాని, గంట గడిచినా గవరయ్య తేలలేదు చెరువులో యెక్కడా

గవరయ్య ఏదో తమాషా చేశాడనుకుంటూ రంగడు యింటికి వెళ్ళిపోయాడు

మర్నాడు ప్రొద్దున్న గవరయ్య శవం చెరువులో తేలింది ఆ చెరువులో పాములు ఉన్నాయని, ఊబి ఉందని, జనం మామూలుగానే అనుకుని, గవరయ్య ఊరుకు చేసిన సహాయమంతా ఒక్కమాటలో మరిచిపోయారు అంతా జీవితంలో 'నా' అనేవాళ్లు లేని గవరయ్యకై కన్నీరు కార్చేవారే కనిపించలేదు కాని రంగడు మాత్రం గవరయ్య చనిపోయేడని కుమిలి కుమిలి యేడ్చాడు. ★